ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 10-04-2026 పేజీలు : 16

# ఫుట్‌పాత్ దందాకు చెక్



- ఆక్రమణదారుల ఆట ముగిసింది!
- పోలీసుల సాయంతో కఠిన చర్యలు, రూ.25 వేల జరిమానా
- షాపూర్ నగర్ నుంచి సూరారం వరకు భారీ డ్రైవ్...
- ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

9 పేజీలో...

## జీడిమెట్లలో అక్రమ

# ఆక్రమణలపై కఠిన చర్యలు

-రహదారులను ఆక్రమించిన దుకాణాలు, నిర్మాణాల తొలగింపు

- మళ్లీ ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక

జీడిమెట్ల, ఏప్రిల్ 9: (విజన్ ఆంధ్ర); జీడిమెట్ల సర్కిల్-55 పరిధిలో రహదారులపై జరిగిన అక్రమ ఆక్రమణలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గురువారం తొలగించారు. సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ చర్యల్లో ప్రసూన నగర్, నందిని మెడికల్ షాప్ పరిసరాలు, శ్రీనివాస్ నగర్, కాకతీయ నగర్, దుర్గా ఎస్టేట్-3 టెంపుల్ ప్రాంతం, వేంకటేశ్వర ఆలయం దండమూడి ఎంక్లేవ్ ప్రాంతాల్లో రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, షెడ్లు, ఇతర నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం రహదారులను స్వేచ్ఛగా ఉపయోగించుకునేలా



చేయడం కోసం ఇటువంటి చర్యలు కొనసాగుతాయని తెలిపారు. రహదారులపై అక్రమంగా ఆక్రమణలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఏసీపీ జీషన్, టీపీఎస్ మచేందర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుక దందా ఇష్టారాజ్యం

-జాతీయ రహదారిపై కాలుస్తున్న ఇటుక

-ఇబ్బందుల్లో ప్రయాణికులు, గ్రామస్తులు

-నిబంధనలో పాటించని ఇటుక యజమానులు

12 పేజీలో...

## గోప్లాపూర్ లో నిర్మిస్తున్న సెల్ టవర్ ను వ్యతిరేకించిన గ్రామస్తులు

2 పేజీలో...

## నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ తెలంగాణ జాగృతిలో చేరిక



5 లో...

## పాలకుల నిర్లక్ష్యంతోనే సాగునీటి ఎద్దటి

- ప్రజాప్రతినిధుల పక్షపాతం ను ప్రశ్నించాలి
- సీతారామ నీళ్లు సింగరేణి ఇవ్వాలి

11 పేజీలో...

# రెండు పడక గదుల ఇండ్లు అద్దెకిస్తే కేటాయింపు రద్దు

- మెడికల్ కళాశాల విద్యార్థుల, సిబ్బంది హాజరు నివేదించాలి
- ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణం వేగవంతం కావాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



3 పేజీలో...

# కోటి 65 లక్షల రూపాయలతో వ్యవసాయ మార్కెట్‌లో నిర్మాణ పనులకు శంకుస్థాపన

-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలిలి

- వ్యవసాయ మార్కెట్లో 11 గ్రామాల విలీనం శుభపరిణామం



6 పేజీలో...

# గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ వితరణ



కారేపల్లి,ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) : గ్రామపంచాయతీ ప్రజల అవసరార్థం,తమ తండ్రి జక్కుల కొమరయ్య జ్ఞాపకార్థం మృతి చెందిన వారి కోసం డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను కుమారులు గ్రామపంచాయతీకి వితరణగా అందజేశారు.సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన జక్కుల కొమరయ్య ఇటీవల మృతిచెందగా గురువారం వారి దశదినకర్మలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారి కుటుంబ సభ్యులు జక్కుల చేరాలు,కుమార్, కొండలు,బాలరాజులు తండ్రి జ్ఞాపకార్థంగా గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి బాడీ ఫ్రీజర్ను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారి కుమారులు మాట్లాడుతూ..పల్లె ప్రాంతాలలో ఎవరైనా వ్యక్తి చనిపోతే ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో లేక సుదూర ప్రాంతాలలో ఉన్న వారి బంధువులు కడసారి చూపుకు నోచుకోకుండానే అంత్యక్రియలు జరుగుతున్నాయన్నారు.అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ ను వితరణగా అందజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకురాలు పగడాల మంజుల, స్థానిక సర్పంచ్ పూనం ఎల్లయ్య,ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు,సెక్రటరీ కె.అనూష,దేగల ఉపేందర్ లు జక్కుల కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసిన తహసిల్దార్ శ్రీనివాసరావు



తొర్రూరు ఏప్రిల్ 09.(విజన్ ఆంధ్ర) : తొర్రూరు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలకు మంచినీరు అందజేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యాపనులపైకార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఎండతీవ్రతపెరుగుతున్నందువల్ల గ్లూకోజ్ లెవెల్స్ పడిపోకుండా వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ మంచినీరు ఎక్కువగా తాగాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఉప్పుల నరసయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీమొద్దీన్, కంటాయపాలెం సర్పంచ్, ఉప సర్పంచ్, మడిపల్లి సర్పంచ్, జీపీఓ లు, కార్యాలయ సిబ్బంది, కార్యాలయానికి వచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామవరం ప్రాంతానికి యుద్ధ ప్రాతిపదికన మంచి నీళ్లు అందించాలి

భద్రాద్రి కొత్తగూడెం అర్బన్ (విజన్ ఆంధ్ర) : కార్పొరేషన్ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఉన్న నీటి ఎద్దడి నివారించేందుకు చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన మంచినీళ్లు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా అధికారులకు పిలుపునిచ్చారు.గురువారం ఉదయం రామవరం లోని కిన్నెరసాని,భగీరథ పనుల పైప్ లైన్లను,నూతన ట్యాంకులను పరిశీలించి ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు 125 కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని మంజూరు చేయించి ప్రజలు మంచినీళ్లకు బాధపడొద్దని కృత నిశ్చయంతో చేసిన పనులకు అధికారుల అలసత్వం ద్వారా పనులు జాప్యం అవుతున్నాయని అన్నారు.తక్షణమే మిషన్ భగీరథ పనులను పూర్తి చేసి నూతన ట్యాంక్ కి నీళ్లు ఎక్కించి రామవరం లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులకు ఫోన్లో ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.అలాగే పాత కిన్నెరసాని ట్యాంక్ ద్వారా సాయంత్రానికి నీళ్లు అందించాలని అధికారులకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు.అలాగే స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేసుకొని మంచినీటి సరఫరా లో అవాంతరాలు ఏర్పడకుండా చూసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.అలాగే పైప్ లైన్ జరుగుతున్న ప్రాంతాల్లో శిథిలమైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని మిషన్ భగీరథ



అధికారులను ఆయన ఆదేశించారు.పనులను పరిశీలించిన సిపిఐ ప్రతినిధి బృందంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్య శ్రీనివాస్,రామవరం బ్రాంచ్ కార్యదర్శి మద్రి గోపి,త్రీ టౌన్ టౌన్ ఏరియా కార్యదర్శి యూసుఫ్,14,16,17 వ డివిజన్ కార్పొరేటర్స్ సుధాకర్ రాజు,మునిగడప పద్మ,ఎర్రబెల్లి శంకర్,సీనియర్ నాయకులు మాటేటి గోపాల్, సర్పంచ్ నగేష్,రమేష్,అంకుష్ గంటాడి కోటేశ్వరరావు, ఖంపెల్లి దుర్గయ్య, నాగరాజు,శివ,రాజు,జగ్గు, చందు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గోప్లాపూర్ లో నిర్మిస్తున్న సెల్ టవర్ ను వ్యతిరేకించిన గ్రామస్తులు

## - సెల్ టవర్ నిర్మాణం తో మా ప్రాణాలకు ముప్పు వస్తుందని రోడ్డుపై ధర్నా కు దిగిన గ్రామస్తులు

నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం గోప్లాపూర్ గ్రామంలో గ్రామ నడిబొడ్డున నూతనంగా సెల్ఫోన్ టవర్ ను నిర్మాణం చేస్తున్నారన్న విషయాన్ని గ్రామస్తులు ముందుగా తెలుసుకొని మాకు సెంట్ టవర్ వద్దు, సెల్ టవర్ తో మా ప్రాణాలకు ముప్పు వస్తుందని గురువారం రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించడంతో ఆర్టీసీ స్కూల్ బస్సులకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పెంట్లవెల్లి పోలీసులు గోపులాపూర్ గ్రామానికి చేరుకొని ధర్నాను విరమింప చేశారు. ఈ సందర్భంగా గోపులాపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ, గ్రామంలో నిర్మిస్తున్న సెల్ఫోన్ టవరు మా గ్రామంలో నిర్మించవద్దని టవర్ గ్రామంలో ఉండడం వల్ల



రేడియేషన్ తో గ్రామంలో ఉన్న గ్రామస్తులకు పక్షవాతం ఇతర అనారోగ్యాల బరిన పడతామని అలాంటి టవర్ గ్రామానికి దూరంగా నిర్మాణం చేయాలని వాళ్ళ అన్నారు. అలాగే గ్రామంలో నిర్మిస్తే సహించబోమని వాళ్లు హెచ్చరికలు చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో గోపులాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యా బోధనతోనే మెరుగైన ఫలితాలు

కారేపల్లి, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : నాణ్యమైన విద్యాబోధన, ఆకర్షణీయమైన బోధనా పద్ధతుల ద్వారానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని,ఇది వారి సమగ్ర వికాసానికి, ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుందని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని తొడితల గూడెం ప్రాథమికోన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల, వంతుల్ నాయక తండా పాఠశాలలను ఆయన సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ బోధన అభ్యసన ప్రక్రియలను పరిశీలించి విద్యార్థులతో ఉపాధ్యాయులతో ముచ్చటించారు.ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలలో ఫైవ్ ప్లస్ వన్ సిస్టం అమలులో ఉందని,తరగతి బోధన అభ్యసన ప్రక్రియలో పాఠ్యపుస్తకాలను,వర్క్ బుక్కులను కోఆర్డినేట్ చేసుకుంటూ తమబోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని!తద్వారా మాత్రమే పిల్లలకు అభ్యాసం పెరుగుతుందని అన్నారు.అదేవిధంగా తరగతి



గదులలో జరిగే నాణ్యమైన విద్యాబోధన ద్వారా మాత్రమే విద్యార్థులు వారి తల్లిదండ్రులు బడుల వైపు ఆకర్షితులవుతారని,తద్వారా బడులలో నమోదు పెరుగుతుందని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ పర్యటనలో వారి వెంట ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,సిఆర్పి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ ప్రియాంక ను అభినందించిన డిఎంహెచ్వో డాక్టర్ జె సంధ్య కిరణ్ మై

గద్వాల ఏప్రిల్ 9( విజన్ ఆంధ్ర) : వరల్డ్ హెల్త్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా, బస్తీ దవఖాన రాంనగర్ జోగులాంబ గద్వాల జిల్లా లో ఉత్తమ సేవలందించింది నందుకు గాను బెస్ట్ మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ ప్రియాంక అభినందించారు. అంతేకాకుండా గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (ఏఏఎం) పెంచికలపాడు లో ఉత్తమ సేవలు అందించినందుకు ఎంఎల్ఎచ్ పి. నందకిషోర్, ఏఎన్ ఎం. సాలమ్మకి రవీంద్ర భారతి హైదరాబాద్ లో, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, 07.4.2026 న మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో,జిల్లా వైద్య అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మై, డాక్టర్ ప్రియాంక ని అభినందించారు,

ఈ ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రియాంక కు అభినందనలు తెలిపారు. ఇలాగే వైద్య సిబ్బంది అందరూ కూడా మంచిగా పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలని సందర్భంగా డిఎంఎచ్ఓ . తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రాజు, డాక్టర్ ప్రసూన, డాక్టర్ అస్గర్ అలీ,ఆఫీస్ సూపరింటెండెంట్ ముని ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే మధుసూదన్ రెడ్డి, వరలక్ష్మి, శివన్న శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధం అమలు తీరును పరిశీలించిన ఎంపీడీఓ



పెన్‌పహాడ్, ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామంలో అమలవుతున్న సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. జానయ్య, మండల పరిషత్ అధికారి రాజేశ్వర్ సందర్శించి పరిశీలించారు. గ్రామ సర్పంచ్ పోనుగోటి నరేందర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి,కుటుంబాల ఆర్థిక స్థితిగతు మెరుగుపడటానికి మద్యపాన నిషేధం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కడా మద్యం విక్రయాలు జరగకుండా సర్పంచ్,గ్రామ కమిటీ తీసుకుంటున్న జాగ్రత్తలను వారు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ పోనుగోటి నరేందర్ మాట్లాడుతూ, గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బెల్ట్ షాపులను తొలగించామని, ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జానకి రాములు సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను కలిసిన బిజెపి నాయకులు

విజన్ ఆంధ్ర :సదాశివపేట : సదాశివపేట మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జి. హరిచంద్ర ప్రసాద్ ను బిజెపి మండల పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య ఆధ్వర్యంలో నూతన తహసిల్దార్ ను ఆయన చాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పుష్ప గుచ్చాలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ నామ హరీష్ , నాయకులు జగన్నాథ్ రెడ్డి, లక్ష్మణ్, నాగరాజు, సుభాన్, ప్రసాద్, అనిల్ ప్రశాంత్, దుర్గరాజు , శ్రీకాంత్ సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలియజేసిన మాజీ జడ్పిటిసి

బూర్గంపాడు , మండలం సారపాక గ్రామ పంచాయతీలో గల ITC PSPD కాంట్రాక్ట్ కార్మికుల జీూజ యూనియన్ ఆధ్వర్యంలో 15వ రోజు రిలే నిరాహారదీక్ష నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి దీ=ూ పార్టీ తరపున మద్దతు తెలియజేసిన బూర్గంపాడు మండల మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, బూర్గంపాడు మండలంలో ఉన్న ఐటీసీ కర్మాగారంలో చుట్టు ప్రక్కల ఉన్న పరిసర ప్రాంతాల నుంచి ఎంతో మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారు, వారికి న్యాయపరమైన వేతనాలు అందించాలి, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్న వేతనాలతో జీవనం సాగించటంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు, కనుక 13 వ వేతన ఒప్పందంలో జరిగిన అన్యాయాన్ని గుర్తించి 14వ వేతన ఒప్పందంలో కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగేలాగా సానుకూలంగా స్పందించి మంచి వేతనాన్ని అందించాలని కోరుకున్నారు, కార్మికులకు మంచి వేతనాన్ని అందించడంతో కార్మికులందరూ కలిసికట్టుగా పనిచేసి కంపెనీ అభివృద్ధికి దోహదపడతారు కనుక వారికి న్యాయం జరిగేలాగా ఆలోచించాలని అన్ని యూనియన్లు కలిసికట్టుగా కార్మికులకు అండగా నిలవాలని అన్నారు, దీ=ూ పార్ట్ తరఫున సంపూర్ణ మద్దతు



తెలియజేస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత గారు, దీ=ూ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ గారు, దీ=ుఖ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి గారు ,టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను గారు ,యూత్ అధ్యక్షుడు సోములక్ష్మి చైతన్య రెడ్డి, తాళగుమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, మాజీ ఎంపీటీసీ దాసరి వెంకటరమణ, చల్లకోటి పూర్ణ చందర్, బానోత్ శ్రీను , బొబ్బిలి, పంగి సురేష్, ఆంజనేయులు, మరియు, ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

తెలకపల్లి, ఏప్రిల్ 9( విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించారు

ఈ సందర్భంగా ఆసుపత్రి భవనంలోని సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ భవనాన్ని త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొనసాగుతున్న 99 రోజుల కార్యాచరణలో ఆరోగ్య సేవలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని నూతన ఆసుపత్రి భవన ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చేతుల మీదుగా ఆసుపత్రి ప్రారంభోత్సవం నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణ, అవసరమైన వసతులు, ప్రజల సౌకర్యాలు తదితర అంశాలపై,



పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రారంభోత్సవానికి పూర్తిగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వైద్యాధికారి రవికుమార్ వైద్య సిబ్బంది సందీప్ రెడ్డి తదితరులు ఉ న్నారు.

# రెండు పడక గదుల ఇండ్లు అద్దెకిస్తే కేటాయింపు రద్దు

గద్వాల ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : గద్వాల పట్టణ శివారులోని రెండు పడక గదుల ఇండ్ల సమీపంలో జిల్లా ఆసుపత్రి, మెడికల్, నర్సింగ్ కళాశాలలు, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ భవనాలు నిర్మించడంతో ఈ ప్రాంతం మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందబోతోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం గద్వాల శివారులో రూ. 5.7 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇందిర మహిళా శక్తి భవనంతో పాటు పక్కనే కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే మెడికల్, నర్సింగ్ కళాశాలల భవనాలు, రెండు పడక గదుల ఇండ్ల సముదాయంను సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిర మహిళా శక్తి భవన నిర్మాణం నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఈ భవనం ప్రారంభించుకున్నాక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వివిధ సందర్భాల్లో శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భవనంలో నిర్మిస్తున్న డార్మెటరీ హాల్స్, ఓపెన్ డైనింగ్, కిచెన్, తదితర గదులను తిరిగి పరిశీలించారు. భవనం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి, ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన నిధులకై ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కావలసి ఉ ండడంతో రెవెన్యూ అధికారులు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను సంబంధిత అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ డిజైన్ పూర్తయితే ప్రతిపాదిత స్థలం వద్ద రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేయవచ్చన్నారు. 2026-2027 విద్యా సంవత్సరంలోనే కేంద్రీయ విద్యాలయ తరగతులు ప్రారంభించాల్సి ఉన్నందున భవన నిర్మాణం పూర్తయ్యే వరకు గోనుపాడు గ్రామం వద్ద ఉన్న గద్వాల మండల కస్తూరిబా విద్యాలయ భవనంలో తాత్కాలికంగా తరగతులు నిర్వహించాలన్నారు.

అనంతరం సమీపంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు నివేదికను ఎప్పటికప్పుడు తమకు పంపాలని ఆదేశించారు. కళాశాలలోని వివిధ విభాగాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బంది నియామకానికి ఉన్న సమస్యలను పరిష్కరించి నిబంధనల ప్రకారం నియామకాలు చేపట్టాలన్నారు. అనంతరం మెడిసిన్ విద్యార్థులకు తరగతి గదిలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలను కలెక్టర్ కాసేపు కూర్చుని పరిశీలించారు. ప్రస్తుత భవనం ముందు రూ.140 కోట్ల అంచనా తో నిర్మించే మెడికల్ కళాశాల భవన నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు మెడిసిన్ విద్యార్థులు తమ సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రాలు ఇవ్వగా పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

అలాగే పక్కనే రూ. 12 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నర్సింగ్ కళాశాల అకాడమిక్, వసతి గృహ భవనాల నిర్మాణ పనులు మిగిలి ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

చివరగా రెండు పడక గదుల ఇండ్లను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడి పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. డిప్పు విధానంలో రెండు పడక గదుల ఇండ్లను కేటాయించబడ్డ అర్హులైన లబ్ధిదారులే నివాసం ఉండాలని, అద్దెకు ఇవ్వడం, అమ్ముకోవడం వంటివి చేస్తే కేటాయింపు రద్దుచేసి ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు పడక గదుల ఇండ్ల సముదాయం వద్ద నీటి సమస్యను పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రింగ్ రోడ్డు సమీపంలో మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో రెండు పడక గదుల సముదాయం నిర్మించడంతో ఈ ప్రాంతానికి భవిష్యత్తులో ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు.

ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, డిఈ లక్ష్మన్న, డీఈవో విజయలక్ష్మి, టిజి ఎంఎస్ ఐడిసి డిఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు ఇందిర, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై జాగ్రత్తలు అవసరం: సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్

**- చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్ అవగాహన కార్యక్రమం**



చేవెళ్ల,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర): మహిళల భద్రతపై అప్రమత్తతతో ముందుకు సాగాలని సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ సూచించారు. గురువారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళల రక్షణ, సాధికారత, మానసిక ఆరోగ్యంపై షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ... మహిళలపై వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సేవల గురించి అవగాహన కల్పించారు. మహిళా సాధికారతతో పాటు మానసిక ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికారత సెల్ కన్వీనర్ కవిత కానిస్టేబుళ్లు మల్లేష్, వైద్యనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నైపుణ్యంతోనే యువతకు ఉపాధి సాధ్యం : దీప్తి సింగ్

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఉద్యోగ అవకాశాలపై అవగాహన**



చేవెళ్ల,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర): నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత స్వయం ఉపాధి సాధించాలని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర హెడ్ దీప్తి సింగ్ తెలిపారు. గురువారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ అవకాశాల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు శిక్షణతో కూడిన ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. 4 వీలర్ సర్వీస్ అసిస్టెంట్, షోరూం హోస్ట్, ఫుడ్ ప్రొడక్షన్, డేటా ఎంట్రీ విభాగాలపై వివరించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సుల వివరాలు వెల్లడించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు అవకాశాలపై సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కో.ఆర్డినేటర్ వెంకట రమణ, జిల్లా ఫీల్డ్ కో.ఆర్డినేటర్ పద్మ, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కంచాలత, కెరీర్ డెవలప్మెంట్ సెల్ కో.ఆర్డినేటర్ ఎ. కవిత పాల్గొన్నారు.

## ఉచిత సబ్సిడీ విత్తనాలను రైతులకు సరఫరా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కేశంపేట ఏప్రిల్ 10( విజన్ ఆంధ్ర ): కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్ఖాన్ పేట గ్రామంలో ఉచిత సబ్సిడీ విత్తనాలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వై శ్రీనివాస్ యాదవ్ వార్డ్ మెంబర్ జింకాల యాదగిరి యాదవ్ పాల్గొన్నారు యాదగిరి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సబ్సిడీలను ప్రతి ఒక్క రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు. ప్రతి రైతుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ రంగానికి మరియు వైద్య రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. గత ప్రభుత్వంలో చేయలేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యాలపై బోనస్ లను కూడా రైతులకు అందిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జింకల నర్సింహా యాదవ్,యాదయ్య, వై నరేష్ యాదవ్, మరియు రైతులు పాల్గొన్నారు.

# అవగాహనే నివారణకు మార్గం

**-ఆరోగ్య కేంద్రాల్లో ర్యాలీలు**

**- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుమల**

**- పీ హెచ్ సీ డాక్టర్ మౌనిక**

కాటారం, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : హెచ్ ఐ వీ, ఎయిడ్స్ వ్యాధి గురించి ముందస్తుగా అవగాహన కలిగివుండాలని, తద్వారా ఎయిడ్స్ వ్యాధిని నివారించడానికి మార్గం సుగమం అవుతుందని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, పీ హెచ్ సీ డాక్టర్ మంతెన మౌనిక అన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో గురువారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మౌనిక హెచ్ఐవి, ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా హాజరైన కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ మనలో చాలా మందికి తమ హెచ్ఐవి స్థితి తెలియదనీ , ముందస్తుగా అవగాహన కలిగి ఉండి, సరైన సమయంలో హెచ్ఐవి ఉన్నది లేనిది అనే స్థితిని తెలుసుకుంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు.

డాక్టర్ మౌనిక మాట్లాడుతూ. హెచ్ఐవి వ్యాధి నాలుగు విధాలుగా మాత్రమే సోకుతుందని, అసురక్షిత లైంగిక సంబంధాల వలన, కలుషితమైన సూదులు సిరంజిల ద్వారా, కలుషితమైన రక్తాన్ని మరోకరికి ఎక్కించడం ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ ఐ వీ సంక్రమణ జరుగుతుందని వివరించారు. కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించడం ద్వారా హెచ్ఐవి నీ నివారించవచ్చనీ అన్నారు. వివాహానికి ముందు శృంగారం వద్దు. వివాహం తరువాత జీవిత భాగస్వామితో మాత్రమే శృంగారం, సరైన విధంగా ప్రతిసారి కండోమ్ లు ఉపయోగించడం ద్వారా సుఖరోగాలను అదుపు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతిసారి డిస్పోజబుల్ సిరంజీ, నీడిల్ మాత్రమే ఉపయోగించడం ద్వారా , ప్రభుత్వం చే గుర్తింపబడిన బ్లడ్ బ్యాంక్ రక్త నిధి నుంచి పొందిన రక్తాన్ని మాత్రమే ఉపయోగించాలన్నారు. హెచ్ఐవి లేదని ధ్రువీకరణ పత్రం ప్రతి బ్యాగు పై ఉందో లేదో సరిగా పరిశీలించాలని తెలిపారు. తల్లికి హెచ్ఐవి ఉన్నా సరే అవసరమైన మందులు వాడితే పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా నివారించవచ్చనీ పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ పరీక్ష ప్రభుత్వ ఆసుపత్రులలోని ఐసిటిసి లలో ఉచితంగా చేస్తారనీ, అలాగే ఈ కేంద్రాల్లో హెచ్ఐవి పరీక్షతోపాటు కౌన్సిలింగ్ , తగిన సూచనలు, సలహాలు, ఇతర ఉచిత సేవలకు సంబంధించిన సమాచారం అందిస్తారని వివరించారు. హెచ్ఐవి సోకిన తల్లికి పుట్టిన బిడ్డకు 18 నెలల లోపు హెచ్ఐవి పరీక్షలు చేయించాలనీ సూచించారు. హెచ్ఐవి సోకిన ప్రతి తల్లి, బాధిత వ్యక్తులు ఏఆర్టి మందులు వెంటనే తీసుకోవడం ప్రారంభించాలనీ, తద్వారా వైరల్ లోడ్ పెరగకుండా సకాలంలో చర్యలు చేపట్టవచ్చని అన్నారు. హెచ్ఐవి పాజిటివ్ అయిన వ్యక్తులు క్షయ వ్యాధి టిబి వచ్చే అవకాశం ఉంటున్నందున తేమడ పరీక్షలను చేయించుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక తో పాటు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య, హెల్త్ సూపర్వైజర్ పద్మావతి, జిల్లా ఎపిడమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, స్టాఫ్ నర్స్ కృపావరం, ఫార్మసిస్ట్ రసియా, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ల్యాబ్ టెక్నీషియన్ పుష్పలత, మహిళా హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి, జాడి శ్యామల, ఇమ్మానియేల్, సురేష్ , ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్తులు ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకోవాలి : రామచంద్రయ్య గౌడ్

**- రావులపల్లిలో ఉచిత వైద్య శిబిరం**



చేవెళ్ల,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర): గ్రామస్తులు ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకుని వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ తెలిపారు. చేవెళ్ల మండల పరిధి రావులపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మలక్పేట్ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆయన సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం లక్ష్యమని, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపడతామని పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, కంటి విభాగాల్లో పరీక్షలు నిర్వహించగా అవసరమైన సూచనలు డాక్టర్ సునీల్, డాక్టర్ అఖిల్, డాక్టర్ అశోక్ రెడ్డి ఇచ్చారు. శిబిరంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, వార్డు సభ్యులు కౌకుంట్ల జ్యోతి వెంకటేష్, జి.మల్లీశ్వరి హనుమంత్, కుమ్మరి గోపాల్, మాజీ ఉప సర్పంచ్ పి.నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు పి.హనుమంత్ రెడ్డి, బుద్దనోల కుమార్, సి.అశోక్, గజ్జలి యాదయ్య, బుద్దనోల కృష్ణ ప్రసాద్, గోటూరి విజయ్ కుమార్, బూర్ల కుమార్, చాకలి రాజు, బేగరి రవీందర్, టీ.లక్ష్మణ్, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంగ్యా తండా స్కూల్లో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

**ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టైలు, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ**



టేకులపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 9: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని మంగ్యా తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సరస్వతీదేవి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ పాఠశాలలో గతంలో సేవలందించి అకాల మరణం చెందిన ఉపాధ్యాయురాలు ఉమారాణి జ్ఞాపకార్థంగా, ఆమె భర్త కరుణాకర్ రెడ్డి కృష్ణశిలతో రూపొందించిన శ్రీ సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని టేకులపల్లి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) జగన్, గ్రామ సర్పంచ్ తారా చంద్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ (ఎస్జీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టైలు, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో నిర్వాహకులు తెలిపారు. పాఠశాల హెచ్ఎం మంగూలాల్, ఉపాధ్యాయులు వీరన్నల సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, సిఆర్పి అబ్బయ్య, ఎస్జీఎఫ్ సభ్యుడు నాగభూషణం, ఎండీఎం వర్కర్ అంలీ, స్వచ్ఛ మిత్ర జ్యోతి, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 'స్కోచ్' అవార్డును గ్రహీత జిల్లా ఎస్పీ జానకి షర్మిలను ఘనంగా సన్మానించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు

?నిర్మల్, ఏప్రిల్ 09:విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లాలో మహిళల రక్షణ కోసం 'పోలీస్ అక్క' అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి, జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక 'స్కోచ్' అవార్డును దక్కించుకున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిలను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు ప్రతినిధులు, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

?ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ ఆధ్వర్యంలో జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎస్పీ, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఖాలిద్, పోశెట్టి , సంతోష్, మహేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

### ఎమ్మెల్యే సత్యనారాయణ...

విజన్ ఆంధ్ర శంకరపట్నం ఏప్రిల్ 9 : పేదల సంక్షేమమే తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గంలో, శంకరపట్నం మండల కేశవ పట్నం రైతు వేదికలో కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను, ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్య అతిథిగాజరై అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాలో పేద బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందజేస్తున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో బోగస్ పెన్షన్లను ఎయిర్వేసుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేఖ, ఎంపీఓ ప్రభాకర్, అన్ని గ్రామాల సర్పంచులు, ఆర్ఐ లు రాములు, ప్రత్యూష, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బడి బాట...



బోధన్, ఏప్రిల్09 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) రాకాసిపేట్ ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమం నిర్వహించారు. గురువారం రాకాసిపేట్ లో చేపట్టిన కార్యక్రమంలో విద్యార్థుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లి తండ్రులకు సూచిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు. ఉపాధ్యాయులు వెంకట్, శ్రీకాంత్, కిషన్ లు ఉన్నారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన ఘటనపై మండల వైద్యాధికారి పరిశీలన



మునగాల ఏప్రిల్09 (విజన్ ఆంధ్ర) మునగాల మండల కేంద్రలో ఇటీవల ఓ ఆర్ఎంపీ వైద్యం వికటించి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై మండల వైద్యాధికారి రవీందర్ గురువారం ఆర్ఎంపీ శ్రీనివాస్ క్లినిక్ ను సందర్శించి పూర్తి వివరాలు సేకరించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. చాతి నొప్పి, గ్యాస్ ట్రబుల్ తో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన శ్రీశైలం గౌడ్ ఆర్ఎంపీ వైద్యుడు శ్రీనివాసు ను సంప్రదించగా.. చికిత్స అందించినప్పటికీ శ్రీశైలం గౌడ్ మృతి చెందాడు. ఆర్ఎంపి అందించిన వైద్యం వికటించడంతో శ్రీశైలం మృతి చెందాలని ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు నమోదు చేశారు. ఈ మేరకు మునగాల పోలీసులు కేసు నమోదు చేసుకొని శ్రీశైలం ఉపదేహాన్ని కోదాడ ప్రభుత్వాసు తరలించి శవ పరీక్షలు నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనపై వైద్యాధికారి చికిత్స విధానం సక్రమంగా జరిగిందా అనే కోణంలో మండల వైద్యాధికారి రవీందర్ విచారణ చేపట్టారు. అనధికారికంగా వైద్యం అందించడం ప్రమాదకరమని, ప్రజలు అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించాలని మండల వైద్యాధికారి సూచించారు. ఘటనపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. అవసరమైతే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన స్థానిక ఎంపీడీవో



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రోజున స్థానిక ఎంపీడీవో రామగిరి.రమేష్ ఆకస్మికమంగా చేశారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలో మూత్రశాలలను పరిశీలించారు.మూత్రశాలలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా, రోగాల బారిన పడకుండా చూడాలన్నారు. మెనూలో ఉన్న ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని శుభ్రమైన కూరగాయలను,గుడ్లను వాడాలని వార్డెన్ ని ఆదేశించారు.మధ్యాహ్నం వండిన వంటలను పరిశీలించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం కావడంతో పాఠశాలలో త్రాగునీటి ఇబ్బందితో పాటు నీటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, రెసిడెన్షియల్ పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తగు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ రెసిడెన్షియల్ హాస్టల్లో ఉన్న స్థానిక సమస్యలపై కలెక్టర్ కి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఎంపీఓ మోహన్ నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు వున్నారు.

# నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ తెలంగాణ జాగృతిలో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత

గద్వాల ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ సత్యన్న బుధవారం హైదరాబాదులోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారిని కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలే అసలైన రక్షణ...

**- చించోడ్ లో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహణ**

**- ప్రజల్లో ఆరోగ్య చైతన్యం నింపిన డాక్టర్ స్రవంతి పి.హెచ్.సి చించోడ్**



షాద్ నగర్ ,విజన్ ఆంధ్ర ఏప్రిల్ 9: ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి. హెచ్.సి) చించోడులో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ గ్రామంలో విశేష స్పందనను పొందింది. హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు నాయకత్వంలో నిర్వహించిన ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే నినాదాలతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ..ఎయిడ్స్ అనగా అక్వైర్డ్ ఇమ్యూనో డిఫిషియెన్సీ సిండ్రోమ్ అని, ఇది హెచ్ఐవీ వైరస్ వల్ల సంభవిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తిలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని, తద్వారా ఇతర వ్యాధులకు లోనయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు.ఎయిడ్స్ లక్షణాలపై అవగాహన కల్పిస్తూ కారణం లేకుండా బరువు తగ్గడం, తరచుగా జ్వరం రావడం, రాత్రివేళ చెమటలు పడడం, లింఫ్ గ్రంధులు వాపు, విరేచనాలు, శ్వాసలో ఇబ్బందులు, శరీరంపై తెల్లటి పూత వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఈ వ్యాధి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.

ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు మాట్లాడుతూ...హెచ్ఐవీ వైరస్ ప్రధానంగా అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్త మార్పిడి, వాడిన సూదులు, సిరంజీలు వినియోగించడం, అలాగే గర్భిణి నుంచి శిశువుకు సంక్రమించడం ద్వారా వ్యాపిస్తుందని వివరించారు. ఒకరి కంటే ఎక్కువ మందితో లైంగిక సంబంధాలు కలిగి ఉండడం కూడా ప్రమాదకరమని హెచ్చరించారు.వ్యాధి నివారణలో భాగంగా సురక్షిత పద్ధతులు పాటించడం, రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం, సూదులు పంచుకోకపోవడం, సమయానికి హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, స్టాఫ్ నర్స్ సువర్ణ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, డీఈవో విజయ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా మారిన బస్ షెల్టర్

**- ప్రయాణికులకు ఇబ్బందులు**

మునగాల ఏప్రిల్09 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జాతీయ రహదారిపై నిర్మించిన బస్ షెల్టర్ నిరుపయోగంగా మారడంతో స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ షెల్టర్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై, వినియోగం లేకుండా పాడైపోతున్నది. బస్సు షెల్టర్ సర్వీస్ రోడ్డులో నిర్మించగా, బస్సులు షెల్టర్ కు కూతవేటు దూరంలోనే జాతీయ రహదారి పైకి వెళ్తున్నాయి. ప్రయాణికులు రోడ్డుపక్కనే నిలబడి బస్సులను ఎక్కాల్సి వస్తోంది. వర్షాకాలంలో, ఎండాకాలంలో షెల్టర్ ఉపయోగం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, బస్ షెల్టర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఈ సదుపాయం ఇలా నిరుపయోగంగా మారడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.గురువారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యకు అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.అనంతరం పివిఎస్ కాలనీ స్కూల్,ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి ఆరవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మీరాజుద్దీన్,కత్తి వెంకటేశ్వర్లు, కొమ్ము అహల్యా దేవి, వేపూరి పర్వతాలు, జుట్టుకొండ నవీన్,తో డేటి బాబు, నాగమణి, పి శ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వంతో సతీమణికి 19 వేల రూపాయల సహాయం

చౌట్కూర్, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : చౌటకూర్ మండలం పరిధిలోని వెండికోల్ గ్రామానికి చెందిన గ్రామ యువకులు మరోసారి మానవత్వ దృక్పథంతో మనసులను గెలిచుకున్నారు. అదే గ్రామానికి చెందిన కమ్మరి మురళి సతీమణి భార్గవి అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న యువత, వారి ఆర్థిక కష్టాలను గమనించి ముందుకు వచ్చారు. తల ఒక్కొక్కరు చేయి వేసి సమీకృతంగా 19 వేల రూపాయలు పోగుచేసి, భార్గవి కుటుంబానికి సహాయం చేశారు. వెండికోల్ గ్రామంలో ఈ ఉదారత్వం జరిగింది. మురళి సతీమణి భార్గవి ఆరోగ్య సమస్యలతో మరణించడంతో కుటుంబం కష్టాల్లో పడిందని. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో, గ్రామ యువకులు స్వయంగా ముందుకు రావడం జరిగింది. తమ సామర్థ్యం ప్రకారం మొత్తం 19,000 రూపాయలు సమకూర్చి, కుటుంబానికి అందజేశారు. ఈ సహాయం గ్రామసభలో జరిగిన చర్చల తర్వాత సాధ్యమైంది. యువకులు "మన గ్రామస్తుల కష్టాల్లో మనం పాలుపంచుకోవాలి" అనే భావంతో ముందుండటం గ్రామ ప్రజల్లో సంతోషాన్ని రేకెత్తించింది. ఇలాంటి చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యత, సహకారాన్ని పెంచుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. వెండికోల్ బిజెపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ, "యువత ఈ విధంగా ముందుండటం గ్రామ అభివృద్ధికి ఆదర్శం" అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో చౌటకూర్ మండలంలో ఇలాంటి సహాయ చర్యలు పెరుగుతున్నాయి.

# వధూవరులను ఆశీర్వదించిన ట్రేడ్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి

మల్హర్, ఏప్రిల్ 09 విజన్ ఆంధ్ర : మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ బొమ్మ విజయ - లక్ష్మారెడ్డి దంపతుల కుమారుడు మహేష్ రెడ్డి, సహన రెడ్డిల నిశ్చితార్థ వేడుక బుధవారం వల్లంకుంటలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాబోయే నూతన వధూవరులను అయిత ప్రకాష్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి, ప్రత్యేకంగా ఆశీర్వదించి మహేష్ - సహనలు నూరేళ్ల పాటు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయుష్ ఆధ్వర్యంలో యోగా, మెగా వైద్య శిబిరాలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్-09(విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో యోగా శిబిరం మరియు మెగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ డా. అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హోమియోపతి పితామహుడు డా. శామ్యూల్ హానిమాన్ జయంతి సందర్భంగా ఉదయం 6:30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా శిబిరం జరగనుంది. అనంతరం జిల్లా ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యునాని వైద్య శిబిరాలు నిర్వహించి దీర్ఘకాలిక వ్యాధులు, కీళ్ల నొప్పులు, ఆస్తమా తదితర రోగాలకు ఉచిత పరీక్షలు, మందులు అందిస్తారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# ఉద్యమకారుడు రాంజీ గోండ్ నీ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**- రాంజీ గోండ్ నగర్ సమస్యలు పరిష్కరిస్తా**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఉట్నూర్, ఏప్రిల్ 09, (విజన్ ఆంధ్ర): ఉట్నూర్ మండలం రాంజీ గోండ్ నగర్ లో మార్సుకోల రాంజీ గోండ్ వర్ధంతి సభ ఏర్పాటు చేసిన గ్రామస్తులు ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ముందుగా టెంకాయ కొట్టి రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. 19వ శతబ్దం మధ్య కాలంలో జరిగిన రాంజీ గోండ్ తిరుగుబాటు ఒక ముఖ్యమైన సంఘటనగా నిలుస్తుంది. రాంజీ గోండ్ నాయకత్వం వహించడం గిరిజన చైతన్యానికి ప్రతీకగా భావించవచ్చు. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ వద్దకు కొన్ని మైళ్ళ దూరంలో ఆయనను పట్టుకొని మర్రి చెట్టుకు ఉరి తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ నేను డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నా ప్రతి స్పీచ్ లో ఉద్యమకారుడు రాంజీగొండ్ నీ ఉదాహరణగా చెపుతున్న, నాయకుడు అవ్వాలనుకునే వారు ఉద్యమాలు చేసిన ఎంతో పోరాటాల చేసిన వీరుడు రాంజీగొండ్ స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో పోరాడాలి అన్నారు. ఆదివాసీల హక్కులకై పోరాడిన వీరుడు రాంజీగోండ్ అని ఆయనని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాంజీ గోండ్ నగర్ సమస్యలు పరిష్కరిస్తాను, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులను ఆదేశిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఆదివాసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కోటి 65 లక్షల రూపాయలతో వ్యవసాయ మార్కెట్‌లో నిర్మాణ పనులకు శంకుస్థాపన

చిట్యాల ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) ; ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని నకరేకల్ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణంలో గురువారం నాడు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కోటి రూపాయలతో నూతన భవన నిర్మాణం,అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డులో 65 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరీ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి తో కలిసి ఆయన శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల వ్యవసాయ మార్కెట్లో కోటి అరవై ఐదు లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే నిన్నటి వరకు చిట్యాల మండలంలోని 11 గ్రామాలు చౌటుప్పల్ మార్కెట్ పరిధిలో ఉండేవి నేటినుండి ఆ 11 గ్రామాలు చిట్యాల మార్కెట్లో విలీనం చేస్తూ ప్రభుత్వం జీవో ఇవ్వడం శుభ పరిణామం అని అన్నారు. రైతులకు పంట చేతికి వచ్చే సమయం కాబట్టి ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి డి ఛాయాదేవి,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, ఎమ్మార్వో ఎం విజయ్ కుమార్, ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి,ఆర్ఐ జానీ షరీఫ్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కాటం వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య,కోనేటి ఎల్లయ్య, దేశపాక లత రాజేష్,కుక్కల మోహన్,ఏర్పుల పరమేష్, బొబ్బిలి సందీప రామిరెడ్డి,షబానా అజీమ్ నిమ్మనగోటి శ్రీనివాస్,మార్కెట్ వైస్ చైర్మన్ సైదులు డైరెక్టర్లు కోనేటి యాదగిరి సెక్రెటరీ జానయ్యమార్కెట్ వైస్ చైర్మన్ సైదులు డైరెక్టర్లు కోనేటి యాదగిరి సెక్రెటరీ జానయ్య,నెరడ సర్పంచ్ మిర్యాల వెంకటేశం,నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన మల్లయ్య,పాటి నర్సిరెడ్డి,జనగాం రవి,ఎస్.కె ఇబ్రహీం,అద్దెల లింగారెడ్డి,పల్లపు బుద్ధుడు,అందె రాములు సాగర్ల యాదయ్య,సిలువేరు శేఖర్,రంగా వెంకన్న,శీల సత్యనారాయణ,కొసనం అశోక్,రెమిడాల నరసింహ,ఇమ్రాన్,కళ్లెం నరసింహ,సల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సదుపాయాలపై జీఎంను కలిసిన ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద గురువారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పలు రైల్వే సమస్యలను ఆయన జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా రైల్వే సదుపాయాల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల, స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా రైల్వే సేవలను విస్తరించాలన్న అంశాలపై చర్చించారు.

ఎమ్మెల్యే వినతిని సానుకూలంగా స్వీకరించిన జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బెల్లంపల్లి ప్రజలకు మెరుగైన రైల్వే సదుపాయాలు అందించేందుకు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే సత్యనారాయణ..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 9) : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరా పట్నం మండలం గుడాటి పల్లె గ్రామంలో నూతనంగా నిర్మాణం చేసిన అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వము సంక్షేమ పథకాలకు ప్రవేశపెట్టి నిధులు విడుదల చేస్తుందని అందులో భాగంగా 13 లక్షల15 వేల రూపాయలతో అంగన్వాడి కేంద్రం నిర్మాణం చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురం అనూష భాస్కర్, ఉప సర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో సూరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం,

నడిగూడెం ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) నాడు నడిగూడెం మండలంలో అటెండర్ గా పనిచేసి పట్టుదలతో అకౌంటిత దీక్షతో సేవా నిరతితో అంచలంచెలుగా పైకి ఎదుగుతూ అదే మండలంలో నేడు తాసిల్దార్ గా విధులందిస్తుండటం ఆదర్శనీయమని నేటి యువత సూరయ్య జీవితం నుంచి ప్రేరణ పొంది జీవితంలో పైకి ఎదగాలని పట్టుదలతో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందని ఆర్ కృష్ణయ్య బీసీ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కోఆర్డినేటర్ కాసాని శివ తెలిపారు, ఈ సందర్భంగా తహసిల్దార్ ని శాలువాతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరు సుదీర్ తిరుపతమ్మ, నారాయణపురం గ్రామ సర్పంచ్ అట్టూరి పుష్పావతి నాగేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఐకెపి సెంటర్ ను కూడా ప్రారంభించారు.



# సామాజిక న్యాయ సాధన క్యాంపెను జయప్రదం చేయండి

## - బి మల్లేష్ సిఐటియు జిల్లా అధ్యక్షులు

చౌటకూర్ ఏప్రిల్ 09( విజన్ ఆంధ్ర) :–చౌటకూర్ మండలం పరిధిలోని శివంపేట్ బీర్ ఫ్యాక్టరీ ఈరోజు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ లో భాగంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిఎల్ శివంపేటకు రావడం జరిగింది ముందుగా కరపత్రం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కులం మతం లింగ భేదం లాంటి సామాజిక అంశాలు మనదేశంలో ప్రజల్ని కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా ఆటంకంగా ఉన్నాయి అని అన్నారు.కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు ముందుకు తెస్తూ కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడి వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నారు అని అన్నారు. అన్ని రకాల దోపిడి అణచివేత వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విభక్తి చేసి పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తుందని అన్నారు.ఏప్రిల్ 6 సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బిటి రణదీవి వర్ధంతి నుండి ఏప్రిల్ 15 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెను నిర్వహించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది అని అన్నారు. ఈ క్యాంపెయిన్ లో సిఐటియు అనుబంధ సంఘాలన్నీ భాగస్వాములు కావాలని రాష్ట్ర కార్మిక వర్గంలో సామాజిక న్యాయసాధన క్యాంపెను విజయవంతం చేయాలని కోరారు.ఈ క్యాంపేది లో భాగంగా ఏప్రిల్ 8 9 10 తేదీల్లో సామాజిక ఉద్యమ నిధిని కార్మికుల నుండి వసూలు చేయాలని ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల్లోని సిఐటియు



యంత్రాంగం పాల్గొనాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో నేటికీ ఇంకా అక్కడక్కడ పరిశ్రమలో విద్యాలయాల్లో పని ప్రదేశాల్లో చాప కింద నీరుల కుల వివక్ష కొనసాగుతుంది అని దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీ ఉద్యోగులు వివక్ష దాడులకు గురవుతూనే ఉన్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకార చర్యలు అన్నింటిని నిరసిస్తూ సిఐటి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలు మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడకుండా సామాజిక న్యాయం సాధించలేము. ఈ లక్ష్యంతోనే రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక ఉద్యమాలకు కార్మిక వర్గం బాసటకు నిలవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి బాగా రెడ్డి, జనరల్ సెక్రెటరీ ప్రసన్న నాయకులు నాగభూషణం, చంద్రయ్య,విట్టల్, లక్ష్మారెడ్డి కాంటాక్ట్ లేబర్ జనరల్ సెక్రెటరీ,కే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలి

## మున్సిపల్ కమిషనర్ కు వినతి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై గురువారం రోజున హుస్నాబాద్ పట్టణ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు , పలు వార్డు ప్రజలు కలిసి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి చర్చించి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టణంలోని 7వ వార్డుతో పాటు అనేక వార్డుల్లో రోడ్ల విస్తరణ పనుల కారణంగా ఇంటి నల్లా పైపులు కట్ కావడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపారు. పైపులను పునరుద్ధరించకుండా, నీరు అందకపోయినా నీటి పన్ను బిల్లులు జారీ చేయడం అన్యాయమని పేర్కొన్నారు. వెంటనే పాత బిల్లులను రద్దు చేసి, పైపులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అలాగే పట్టణంలోని ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలిచి వాటిలో మొలిచిన తుంగ ద్వారా వచ్చే దూది, సూక్ష్మ క్రిములు ఇళ్లలో, హోటళ్లలో ఆహార పదార్థాలపై పడుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా 7వ, 17వ వార్డు ప్రజలుఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొని వెంటనే తుంగను తొలగించాలని కోరారు.ఇంటి పన్నుల రివిజన్‌లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వాటిని సరిచేయాలని, మున్సిపల్ కార్యాలయంలో సమర్పించే దరఖాస్తులకు సరైన పరిష్కారం లభించడం లేదని ఆవేదన



వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి కమిషనర్ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతి పత్రం సమర్పణలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ రవీందర్, కౌన్సిలర్ గాదపాక రవీందర్, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి, లోక్ సత్తా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్కా రెడ్డి మోహన్ రెడ్డి, జేఏసీ కో-కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, అలాగే వార్డు ప్రజలు కొమురెల్లి, వెల్దండి కృష్ణహరి, నూతి రాజేశం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను విన్న మున్సిపల్ కమిషనర్ వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వెంకటాపురంలో రెడ్ రిబ్బన్ ర్యాలీ

వెంకటాపురం (నూగురు) ఏప్రిల్ 9 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో, భాగంగా వైద్య,ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా గురువారం ములుగు జిల్లా వెంకటాపురం సామాజిక వైద్యశాల ఆధ్వర్యంలో రెడ్ రిబ్బన్ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివాజీ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి ప్రజలలో అవగాహన పెంచడం వలన వాటి బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. హెచ్ఐవి ఒక సంక్రమణ వ్యాధి అయినప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీనిని పూర్తిగా నివారించవచ్చునని అన్నారు. ఈ వ్యాధి ప్రధానంగా రక్షణ లేని లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్తం, మరియు తల్లి నుంచి శిశువుకు వ్యాప్తి చెందుతుంది. అయితే, సాధారణంగా కలిసి,మెలిసి ఉండటం, చేతులు కలపడం, లేదా ఆహారం పంచుకోవడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి కాదని, త్వరిత గతిన పరీక్షలు మరియు సమయానికి చికిత్స తీసుకోవడం ద్వారా, హెచ్ఐవి ఉన్నవారు కూడా ఆరోగ్యంగా జీవించగలరని, అందువల్ల ప్రతి ఒక్కరూ



పరీక్షలు చేయించుకోవడం, మరియు అవగాహన పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు.ముఖ్యంగా, హెచ్ఐవి ఉన్న వ్యక్తులపై వివక్ష చూపకుండా, వారికి మద్దతు ఇవ్వడం మన సమాజ బాధ్యత అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఎస్. శాంత కుమారి, నర్సింగ్ ఆఫీసర్స్ బి. శ్రీనివాస్, కె. వరలక్ష్మి, సిబ్బంది మాదరి శిరీష, కుప్పిలి రాధా స్వామి, గణేష్, బాలరాజు, బాలాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నగూడలో ఆరోగ్య శిబిరం



చేవెళ్ల,ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర): ప్రజల ఆరోగ్య పరిరక్షణే మా లక్ష్యమని, ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు రామన్నగూడలో గురువారం 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి వారు నిర్వహించారు. శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు చేశారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ అందించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ... ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. చిన్న సమస్యలను కూడా తేలికగా తీసుకోకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా పెద్ద వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, ఏఎన్ఎంలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఏ టి ఓ ను మర్యాదపూర్వకంగా ఎస్ జి టి ఉపాధ్యాయులు.



బాన్సువాడ ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ ఏటిఓను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం నాయకులు. ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో అసిస్టెంట్ ట్రెజరి ఆఫీసర్ జగన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్ జి టి ఉపాధ్యాయు లు ప్రాన్, ఈ ఎల్ సరేందర్స్ సిపిఎస్ లకు ఎస్ జి టి ఉపాధ్యాయు ల యొక్క సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఏ టి ఓ జగన్ స్పందిస్తూ తమ వంతు సహాయా సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్, బాన్సువాడ మండల అధ్యక్షులు హీరలాల్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి వార్ హన్మాండ్లు, నాయకులు సంద్యాల రవి కుమార్, శ్రీకాంత్ రెడ్డి, పందరి, శివ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు జన్మదినోత్సవ సత్కారం

నడిగూడెం, ఏప్రిల్ 9 ( విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో కాగితరామచంద్రాపురం గ్రామంలో ఘనంగా జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాగిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి నివాసాన్ని సందర్శించిన సంఘ సభ్యులు, కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి, స్వీట్లు పంచిపెట్టి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, జీవితాంతం సమాజానికి సేవలందించిన విశ్రాంత ఉద్యోగులు అందరికీ ఆదర్శప్రాయులని కొనియాడారు. నడిగూడెం మండలంలోని ఈరోజు జన్మదినోత్సవం జరుపుకుంటున్న పెన్షనర్లు అందరూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ జాయింట్ సెక్రటరీ గుండు అనంత



రాములు, మండల కార్యదర్శి ఎల్ బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, గౌరవ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి అప్పారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి అంజయ్య, సీనియర్ పెన్షనర్లు జి రామయ్య, సిహెచ్ విశ్వనాథం తదితరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి డిగ్రీ కళాశాలలో తెలుగు విస్తరణ ఉపన్యాసం

బెల్లంపల్లి, ఏప్రిల్ 7: విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో విస్తరణ ఉపన్యాసం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. 2025-26 అకాడమిక్ కార్యక్రమంలో భాగంగా ఈ ఉపన్యాసాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. లక్ష్మీనరసింహం రిసోర్స్ పర్సన్‌గా హాజరై "తెలుగు సాహిత్యం -- ప్రక్రియలు, పరిచయం" అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. తెలుగు సబ్జెక్టును లోతుగా అధ్యయనం చేస్తే కొత్త విషయాలు తెలుసుకోవచ్చని ఆయన సూచించారు. డిగ్రీ అనంతరం కెరీర్‌ను ఎలా మలుచుకోవాలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.
విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం



రిసోర్స్ పర్సన్ డాక్టర్ డి. లక్ష్మీనరసింహాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ శాలువాతో సత్కరించారు. తెలుగు విద్యార్థులకు ఉపయోగపడే విలువైన విషయాలు వివరించినందుకు ప్రిన్సిపాల్ అభినందించారు.
ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, రిసోర్స్ పర్సన్, తెలుగు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడ్చల్--మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షుడిగా కూన శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సత్కారం

## నివాసంలో శుభాకాంక్షల వెల్లువ

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర); మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ డిసిసి ఉపాధ్యక్షుడిగా నియమితులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం ఆయన నివాసంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో విచ్చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో సత్కరించి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయనకు నూతన బాధ్యతలు దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, జిల్లాలో పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం ఉపయోగపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని



తమ మద్దతును తెలియజేశారు.

# ఆర్టిజన్ సమ్మె... నల్ల బ్యాచిలతో నిరసన

**-డిమాండ్లు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక**

**- కనీస వేతనాల కోసం పోరాటం... జీవో 11 అమలు చేయాలి**

షాద్ నగర్, విజన్ ఆంధ్ర మార్చ్ 9:- షాద్‌నగర్ పట్టణంలో విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికుల సమ్మె రెండో రోజుకు చేరుకుని ఉద్రిక్తత రేపుతోంది. డివిజన్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాచిలతో నిరసన తెలుపుతూ కార్మికులు తమ హక్కుల కోసం గళమెత్తారు. డివిజన్ జేఏసీ నాయకులు ఆంజనేయులు, కన్వీనర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.కార్మికులు తమ ప్రధాన డిమాండ్లుగా విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగుల కన్వర్షన్, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు, టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థల్లో అన్‌మ్యాన్డ్ వర్కర్లను ఆర్టిజన్లుగా విలీనం చేయాలని కోరుతున్నారు. అలాగే 2016కు ముందు అర్హతలతో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, పీస్ రేట్ కార్మికులకు జీవో నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.
ఇదే కాకుండా 2026 పీఆర్సీ (వేతన సవరణ)ను తక్షణమే అమలు చేయాలని కూడా కార్మికులు స్పష్టం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రస్తుతం ఈ ఆందోళనతో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు మరోసారి ప్రాధాన్యతకు వచ్చాయి.ప్రభుత్వం స్పందన ఎలా ఉంటుందో అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

**- వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అక్బర్**

గద్వాల ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమంను జిల్లాలో ఘనంగా నిర్వహించనున్నట్లు వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అక్బర్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశానుసారం, ఈ కార్యక్రమం ఈ నెల 11వ తేదీన ఉదయం 10:00 గంటలకు కృష్ణవేణి చౌరస్తాలో శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలధారణ అనంతరం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి (బీసీ వెల్ఫేర్) సమన్వయంతో నిర్వహించగా, జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖులు, అన్ని శాఖల అధికారులు, పురప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అంగన్వాడీలు నాణ్యమైన సేవలందించాలి

**-- మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్**



స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 09, (విజన్ ఆంధ్ర) : గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్య రక్షణకై అంగన్వాడీలు శ్రద్ధ వహించాలని చేయాలని మున్సిపాలిటీ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు దుస్తుల పంపిణీ, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ వినయ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతల యోగ క్షేమాలు పర్యవేక్షిస్తూ పిల్లల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రాణి కౌన్సిలర్ తోకల అనుష, ఏఎన్ఎం ప్రేమలత గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎమ్మార్వోని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం,చుంచుపల్లి ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి మండల నూతన ఎమ్మార్వోగా పదవి బాధ్యతలు చేపట్టిన కె. నాగరాజుని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి సంపత్,మేకల సురేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.



# ప్రధానోపాధ్యాయుడు ఓదార్యం...

**- విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ ఫాస్ట్**

**కట్టుకాచారాం ఉపాధ్యాయుల కు ప్రశంసలు**



నేలకొండపల్లి, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు బ్రేక్ పాస్ట్ ను అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ ను రూపొందించారు. కానీ విద్యార్థుల పరిస్థితి ని అర్థం చేసుకుని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంత ఖర్చుతో విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ పాస్ట్ పథకం ను ప్రవేశపెట్టారు. వేసవి సెలవులు కావటంతో ఒక్కపూట పాఠశాల నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో తల్లిదండ్రులు పనులకు తెల్లవారు జాము నుంచే వెళ్లటంతో విద్యార్థులు ఆకలి తో బడికి వస్తున్న విషయం ను గ్రహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు సొంత ఖర్చులతో ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందిస్తున్నారు.

4 5 పాఠశాలలు ముగిసే వరకు ప్రతీ రోజు రోజుకో రకం బ్రేక్ఫాస్ట్ ను అందించనున్నట్లు తెలిపారు. తన సొంత ఖర్చులతో 40 మంది విద్యార్థులకు ప్రతీ రోజు బ్రేక్ఫాస్ట్ ను అందించే ఏర్పాట్లు చేశారు. విషయం ను తెలుసుకున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కు చేరుకుని ఉపాధ్యాయులను అభినందించారు. ఇటీవల ఈసీఆర్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెచ్ఎం. రామదాసు ను గ్రామస్తులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో హెచ్ పి వి వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమం

భీమదేవరపల్లి ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 14 ఏళ్ల బాలికలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు సూచించారు. భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ పొందేందుకు ఈ టీకా ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా వ్యాధి ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు డా. రుబీనా, డా. రహ్మాన్, ఆశా కార్యకర్త రాజిత, పాఠశాల ప్రిన్సిపాల్



అఫ్రీన్, నర్సింగ్ అధికారి హారిక పాల్గొన్నారు. వంగర పీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు..

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:

**- తహశీల్దార్ సరిత**

మునగాల ఏప్రిల్09 (విజన్ ఆంధ్ర) మండలంలోని రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మునగాల తహశీల్దార్ సరిత సూచించారు. గురువారం మునగాల మండల కేంద్రంతో పాటు ,విజయ రాఘవపురం, గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు... రైతులకు కనీస మద్దతు ధర (మీరా) అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించాలని ఆమె కోరారు. మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే రైతులకు మద్దతు ధర తో బాటు 500 రూపాయల బోనస్ లభిస్తుందని తెలిపారు. ధాన్యం తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పంటను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటయ్య, సర్పంచ్ సుంకర పిచ్చయ్య, ఉప సర్పంచ్ వెంకట్, నల్లపాటి శ్రీనివాసరావు, అజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాజు, ఏపీఎం కరుణాకర్, సంఘ బంధం సభ్యులు, రైతులు పాల్గొన్నారు

# ఫుట్‌పాత్ దందాకు చెక్

**- ఆక్రమణదారుల ఆట ముగిసింది!**

**పోలీసుల సాయంతో కఠిన చర్యలు, రూ.25 వేల జరిమానా**

**షాపూర్ నగర్ నుంచి సూరారం వరకు భారీ డ్రైవ్...**

**ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

గాజులరామారం, ఏప్రిల్ 9: (విజన్ ఆంధ్ర); గాజులరామారం సర్కిల్ పరిధిలో అక్రమ ఆక్రమణలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. షాపూర్ నగర్ నుండి సూరారం వరకు ఉన్న ప్రధాన రహదారిపై సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు విస్తృత స్థాయిలో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. పోలీసు సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో రహదారులను ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో రహదారులు, ఫుట్‌పాత్‌లపై అక్రమ ఆక్రమణలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లను ఆక్రమించడాన్ని అసలు సహించబోమని హెచ్చరించారు. సూరారం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఒక గ్రానైట్, మార్బుల్ షాప్ యజమాని ఫుట్‌పాత్‌ను ఆక్రమించినందుకు రూ. 25,000 జరిమానా విధించి, వెంటనే వసూలు చేయడం జరిగింది. ఈ చర్య ఇతర ఆక్రమణదారులకు గట్టి హెచ్చరికగా మారింది. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, ఏసీపీ సుమిత్ర, టీపీఎస్ మచేందర్, ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు చేపట్టిన ఈ చర్యలతో రహదారులు విశాలంగా మారి, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై కూడా ఇలాంటి డ్రైవ్‌లు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజా కవి వీరబాబు కు ఘన సన్మానం

నేలకొండపల్లి, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ ప్రజా కవి చిలకబత్తిని వీరబాబు ను ఘనంగా సన్మానించారు.
మండలి వెంకటకృష్ణారావు శత జయతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం లో తన ప్రతిభ ను చూపారు. దీంతో నిర్వహాకులు ఉత్తమ కవిగా ఎంపిక చేసి అవార్డు ను అందుకున్నారు. ప్రపంచ శాంతి కాంకిస్తూ తన కవిత్వతంతో విశేషంగా అకట్టుకున్నారు. ఈ మేరకు ప్రపంచ రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు బుద్ధప్రసాద్ చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు గుత్తికొండ సుబ్బారావు, సాధనాల నాయుడు. లెనిన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

### - గాయత్రీ నగర్‌లో విస్తృత స్వచ్ఛత పనులు
### - ఆక్రమణల తొలగింపు నుంచి గుంతల పూడ్చివేత వరకు చర్యలు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్--55లో ప్రజల సంక్షేమం, పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేడు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం గాయత్రీ నగర్, 285వ వార్డులో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు పలు కీలక పనులు చేపట్టనున్నారు. ముఖ్యంగా చెట్ల కొమ్మల కత్తిరింపు, ఆక్రమణల తొలగింపు, రహదారులపై గుంతల పూడ్చివేత, అక్రమ నిర్మాణాల కూల్చివేత, పారిశుధ్య నిర్వహణ వంటి పనులు నిర్వహిస్తారు. ప్రాంతంలో పరిశుభ్రతను మెరుగుపరచడం, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. స్థానిక ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు జీడిమెట్ల సర్కిల్--55 డిప్యూటీ కమిషనర్ ప్రకటన విడుదల చేశారు.

### ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే కాలే యాదయ్య

### - హాజరైన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి డోలు బాలమణి కృష్ణయ్య నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొత్తగా నిర్మించిన ఇళ్లను లబ్ధిదారులకు అందజేసి, గృహ ప్రవేశ వేడుకల్లో భాగమయ్యారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా సొంత ఇల్లు కల్పించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు గుండాల అశోక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, స్వరూప మహేందర్ గౌడ్, పావని చెన్నయ్య, నర్సింలు, నవనీత స్వామి, శాంతమ్మ యాదయ్య, రాజు నాయక్, సందీప్ గౌడ్, చెన్నయ్య, మాణిక్యం నాయకులు రవీందర్ నాయక్, అశ్విని, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాహుల్, సంజీవరెడ్డి, కిషోర్, శ్రీనివాస్, మాధవరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రఫీక్, సూర్య, మహేష్ ,రమేష్ ,దయాకర్, జంగయ్య, రవీందర్, లబ్ధిదారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జన్నారం, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : ఎంఎస్ యూ ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా ని ర్వహించారు. ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భావ దినో త్సవాన్ని పురస్కరించుకుని గురువారం రోజున జన్నారం మండలకేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ఎన్ ఎస్ యూ ఐ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ ఎస్ యూఐ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాం టిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువ జన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూఐ నాయ కులు పాల్గొన్నారు.



## నీతి నిజాయితీలకు నిలువుటద్దం నర్రా రాఘవరెడ్డి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

చిట్యాల ఏప్రిల్ 09,(విజన్ ఆంధ్ర); నీతి,నిజాయితీలకు నిలువుటద్దంగా,ప్రజలకు నిస్వార్థ సేవలందించిన ప్రజా నాయకుడు నర్రా రాఘవరెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన అమరజీవి నర్రా రాఘవరెడ్డి పదకొండవ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ,ప్రజల పక్షపాతిగా అసెంబ్లీలో తమ వాణి పాలకులకు వినిపించిన రాఘవరెడ్డి లాంటి నాయకులు కరువైనారని ఆవేదన వ్యక్తం చేశారు.నల్లగొండ జిల్లా సాగు తాగునీటి కోసం పట్టుబట్టి యస్ యల్ బి సి నీటిని రప్పించిన ఘనత సిపిఎం శాసన సభ్యులకు, నర్రా రాఘవరెడ్డి కి ఉందని చెప్పారు.ఆరు పర్యాయాలు నకిరేకల్ ఎమ్మెల్యే గా, సిపిఎం శాసన సభా పక్ష నాయకుడిగా పనిచేసి, అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలతో మెప్పించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాఘవరెడ్డి సేవలు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు మరువలేనివని కొనియాడారు.రాఘవరెడ్డి ఆశయ సాధన కోసం కృషి చేయడమే కమ్యూనిస్టు కార్యకర్తల ముఖ్య కర్తవ్యం అని అన్నారు.పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ గా,సమితి ప్రెసిడెంట్ తోపాటు సుదీర్ఘ కాలం నకిరేకల్ ఎమ్మెల్యే గా పని చేసి, రైతు, కూలీల సమస్యలే కాకుండా కల్లు గీత,, గొర్రెల మేకల పెంపకం దారుల,గ్రామ సేవకుల హక్కుల కోసం పని చేసి, కొత్త జీ.వో లను సాధించారని అన్నారు.ప్రజా నాట్య మండలి కళాకారుడిగా పల్లె సుద్దులు చెప్పి,పాలక పక్షాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతులను చేసిన ప్రజల మనిషి నర్రా రాఘవరెడ్డి అని చెప్పారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారీ ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ,మల్లం మహేష్,పెంజర్ల సైదులు, చింతపల్లి బయ్యన్న, మండల పార్టీ నాయకులు రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, అరూరి శ్రీను,ఐతరాజు నర్సింహా, యాదయ్య, కల్లూరి కుమార స్వామి, మెట్టు నర్సింహా, పంది నరేష్, జిట్ట స్వామి,అక్కెనపల్లి నాగయ్య వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్రా కిశోర్,పాలమాకుల అర్జున్, చింతపల్లి క్రిష్ణయ్య, బూరుగు విజయ్, శ్రీను, నర్రా శేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రమేష్, బాబురావు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడప రిమ్స్‌లో రెండో రోజు కొనసాగుతున్న జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరం



కడప,ఏప్రిల్ 9: (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలోని జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ జిల్లా యంత్రాంగం, సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం రెండో రోజు కూడా ఉత్సాహంగా కొనసాగింది. ఈ శిబిరానికి జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు
శిబిరంలో అందుబాటులో ఉన్న ముఖ్యమైన వైద్య పరీక్షలు:
ఈ హెల్త్ క్యాంప్‌లో జర్నలిస్టులకు సుమారు 20 రకాలకు పైగా పరీక్షలను ఉచితంగా వైద్య నిపుణులు నిర్వహించారు. అందులో ముఖ్యమైనవి:సంపూర్ణ రక్త పరీక్ష సంపూర్ణ మూత్ర పరీక్ష కాలేయ పనితీరు పరీక్ష కొలెస్ట్రాల్ పరీక్షలు కిడ్నీ ప్రాథమిక పరీక్షలు థైరాయిడ్ పరీక్షలు ఐరన్ మరియు ఫెర్రిటిన్ పరీక్షలు షుగర్ పరీక్ష ( విటమిన్ పరీక్షలు హార్మోన్ పరీక్ష గుండె పనితీరు పరీక్ష హెమోగ్రామ్ .
రిమ్స్ ఆసుపత్రికి చెందిన ప్రత్యేక వైద్య బృందం జర్నలిస్టులకు వ్యక్తిగత ఆరోగ్య సలహాలను అందజేస్తోంది. వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు, తదుపరి చికిత్స అవసరమైన వారికి తగిన మార్గదర్శకాలను వైద్యులు సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పద్మజ.మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యల కోసం శ్రమించే జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క జర్నలిస్ట్ వినియోగించుకోవాలనికోరారు.జర్నలిస్టులందరూ ఈ వైద్య శిబిరానికి సహకరిస్తూ, తమ ఆరోగ్య వివరాలను నమోదు చేయించుకుంటున్నారని ఈ కార్యక్రమంశ్రీ నేటితో ముగియనున్న నేపథ్యంలో, మిగిలిన జర్నలిస్టులు కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత త్రాగునీరు చలివేంద్రం

మహాదేవపూర్ ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర ) కాళేశ్వరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి చేతుల మీదుగా గురువారం రోజు కాళేశ్వరం బస్టాండ్ లో ఉచిత త్రాగునీరు చలివేంద్రం ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మరియు వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ అభివృద్ధికి భారీ ప్రణాళికలు



**- రూ.104 కోట్ల పనులకు ప్రణాళిక సిద్ధం**

**- మౌలిక వసతుల విస్తరణపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దిశానిర్దేశం్ణ సిసి రోడ్లు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యం**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర); పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధ్యక్షత వహించగా, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే మంజూరైన రూ. 32 కోట్ల విలువగల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్తగా ప్రతిపాదించిన రూ. 72 కోట్ల అభివృద్ధి పనులను కూడా త్వరగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ప్రజా సంక్షేమం దృష్ట్యా వివిధ డివిజన్ల పరిధిలోని బస్తీలు, కాలనీలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సిసి రోడ్ల నిర్మాణం, రోడ్ల మరమ్మతులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థల విస్తరణ, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పెరుగుతున్న పట్టణీకరణ, జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఈ శ్రీకాంతి, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈఈలు పాపమ్మ, సంధ్య, డి. విరాట్ రాజ్, వసంత, బాల మురళీ, ఏఈలు అనురాగ్, కళ్యాణ్, గోపాల క్రిష్ణ, ప్రవీణ్ కుమార్, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం

బెల్లంపల్లి ఏప్రిల్ 8 విజన్ ఆంధ్ర : ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిలుముల సాయి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బెల్లంపల్లిలో రూ. 2 కోట్లతో నూతన పీజీ కళాశాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల సర్పంచ్ రామన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి యూనిస్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఏల్పుల రోహిత్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బత్తుల రవి, ఉపసర్పంచ్ డాకూరి సురేష్, రంగ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు హాజీబాబా, మండల అధ్యక్షుడు ప్రణయ్, నాయకులు ములుగు సురేందర్, హేమంత్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ పునర్నిర్మాణ పనులను సాంప్రదాయం,నాణ్యతతో నిర్మాణం చెప్పట్టాలి

**స్పెషల్ సెక్రటరీ శ్రీనివాసరాజు**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**

కొడంగల్, ఏప్రిల్ 09విజన్ ఆంధ్ర : కొడంగల్ నియోజకవర్గం లోని శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వరాలయం ను గురువారం స్పెషల్ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి లతో కలిసి బాలలయం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం లో వేద పండితులచే ఆశీర్వాదములు అందుకున్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ సెక్రటరీ సంయుక్తంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణ పనులు సంప్రదాయ నిర్మాణ శైలిని కాపాడుతూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గర్భగుడి, ముఖ మండపం,కళ్యాణ మండపం, కళ్యాణ కట్ట, అన్నదానం, ప్రసాదలయం, పార్కింగ్, ప్రాకారాల పునరుద్ధరణతో పాటు ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులు మ్యాప్ ద్వారా పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ వ్యవస్థ, తాగునీటి సదుపాయం, ప్రసాదం పంపిణీ కేంద్రాలు, పార్కింగ్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని ఆదేశించారు. నిర్మాణ పనుల సమయంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

పునర్నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శన వసతులు అందుబాటులోకి వస్తాయని వారు తెలిపారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో కాడ అభి వృద్ధి అధికారి వెంకట్ రెడ్డి,ఆర్ అండ్ బి అధికారులు తదితరులు ఉన్నారు.

## బద్వేలు మార్కెట్ యార్డులో పశువుల సంత నిర్వహణ



బద్వేలు, ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డు లో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన రైతులకు సంబంధించిన మేకలు, గొర్రెలు, ఇప్పటివరకు సంత నిర్వహించామని శుక్రవారం 10 తేదీ నుండి పశువులను కూడా బద్వేలు మార్కెట్ యార్డులో సంత నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి తెలిపారు

# పాలకుల నిర్లక్ష్యంతోనే సాగునీటి ఎద్దటి

**- ప్రజాప్రతినిధుల పక్షపాతం ను ప్రశ్నించాలి**

**- సీతారామ నీళ్లు సింగరేణి ఇవ్వాలి**

కారేపల్లి,ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర) : పాలకుల నిర్లక్ష్యతోనే ఏజన్సీ ప్రాంతాలలో సాగునీటి ఎద్దటి వచ్చిందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.గురువారం కారేపల్లి మండలం చీమలపాడులో సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులతో సదస్సు రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈసదస్సులో బొంతు రాంబాబు మాట్లాడుతూ సింగరేణి, కామేపల్లి మండలాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై ఏ ప్రాజెక్టు నుండి ఈ ప్రాంత రైతులకు చుక్కనీరు అందటం లేదన్నారు. ఏజన్సీ ప్రాంతాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివక్షతకు గురి కాగా,తెలంగాణ పాలకులు సైతం వివక్షత చూపుతున్నారని విమర్శించారు. జిల్లాలో కీలకమైన పదవుల్లో ఉన్న ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు పక్షపాతంతో తమ



నియోజకవర్గాల అభివఅద్ధికే తప్ప గిరిజన ప్రాంతాలపై దష్టిపెట్టటం లేదన్నారు.గిరిజన ప్రాంతాలలో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు సైతం వారి సీట్లు కాపాడుకోవటం,వచ్చే కమిషన్ల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి క ష్ణ మాట్లాడుతూ సీతారామ కాలువల కింద భూమి కోల్పోతున్న నిర్వాసిత రైతులకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయని కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.మధ్య దళారీలు గిరిజన,గిరిజనేతర పేదలను మోసగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు.5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉందని,ఉద్యోగాలు చేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతమని కారణాలతో పరిహారంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని,రైతులు రాజకీయాలకు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సులో సిఐటియు మండల కన్వీనర్ కే.నరేంద్ర,గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, రైతు సంఘం నాయకులు రాసబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య,ఎర్రిపోతు భద్రయ్య,శేరు వెంకటేశ్వర్లు,రాములు,ఎస్కే చిన సైదులు, రైతులు శేరు వెంకటేశ్వర్లు,ఉమా,సైదులు,పాటి రంగయ్య,వీరన్న,గోకినపల్లి భారత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో షాపుల వేలంపాటకు సిపిఎం తీవ్ర వ్యతిరేకం

**సమస్యలు పరిష్కరించకుండా వేలంపాట అన్యాయం**

**-లీజు విధానంతోనే నిర్వహణ సాధ్యం**

**- ఆపకపోతే భారీ పోరాటం చేస్తామని హెచ్చరిక**



బాచుపల్లి/నిజాంపేట్, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర): బాచుపల్లి, నిజాంపేట్ ప్రాంతాల్లోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో షాప్ లను వేలంపాటకు పెట్టే ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం తీవ్రంగా స్పందించారు. బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను సిపిఎం జిల్లా బృందం సందర్శించి అక్కడి నివాసితులతో సమావేశమైంది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పి. సత్యం మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండా మడిగెలను వేలంపాటకు పెట్టడం అన్యాయమని విమర్శించారు. గతంలో ఈ మడిగెలను అసోసియేషన్‌ల ద్వారా లీజుకు ఇచ్చి వచ్చిన ఆదాయంతో లిఫ్ట్ మెయింటెనెన్స్, విద్యుత్ వంటి అవసరాలు నిర్వహించుకోవాలని నిర్ణయించారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మడిగెలను వేలంపాటలో విక్రయించి వచ్చిన డబ్బులతో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం అవాస్తవమని, ఆ నిధులు తాత్కాలికంగానే ఉపయోగపడతాయని తెలిపారు. దీని వల్ల భవిష్యత్తులో నివాసితులకు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లీజుకు ఇచ్చిన వారు అద్దెలు చెల్లించడం లేదని చెప్పడం ప్రభుత్వం బాధ్యత తప్పించుకునే ప్రయత్నమేనని, అద్దెలు వసూలు చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతను చూపిస్తోందని విమర్శించారు. లీజు వ్యవస్థను సక్రమంగా అమలు చేస్తూ, కాలపరిమితిని నిర్ధారించి, అద్దెలు చెల్లించని వారిని బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు. మడిగెల నిర్వహణ బాధ్యతను స్థానిక అసోసియేషన్‌లకు అప్పగిస్తే సమస్యలు సమర్థంగా పరిష్కారమవుతాయని, ఇండ్ల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి 12 కేంద్రాల్లోని 892 మడిగెలను వేలంపాట ద్వారా విక్రయిస్తామని ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాజశేఖర్, వెంకటరామయ్య, శంకర్, చైతన్య, భగత్ తదితరులు, అలాగే బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇటుక దందా ఇష్టారాజ్యం

**-జాతీయ రహదారిపై కాలుస్తున్న ఇటుక**

**-ఇబ్బందుల్లో ప్రయాణికులు, గ్రామస్తులు**

**-నిబంధనలో పాటించని ఇటుక యజమానులు**

ముధోల్: ఏప్రిల్ 09:విజన్ ఆంధ్ర. ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఆయా ప్రధానంగా ఇటుక బట్టిల యజమానులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఇటుక దందాను చేపడుతున్నారు. జాతీయ రహదారి అయినప్పటికీ ఇటుక బట్టీల యజమానులు పట్టినట్లు చేపడుతున్న పనులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

నిబంధనలు పాటించని ఇటుక యజమానులు..

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని పదుల సంఖ్యలో ఇటుక బట్టిలను యజమానులు నిర్వహిస్తున్నారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇటుక బట్టీలను ధనర్జీయే ధ్యేయంగా ఇటుకబట్టిన యజమాన్యులు పాటిస్తున్నారు. జాతీయ రహదారిపై ఇటీవలే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలు లేకుండా పగలు, రాత్రి, ఉదయం అనే తేడా లేకుండా ఇటుక బట్టీలను కాలుస్తూ వాహనదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో వాన దారులు రోడ్డు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని పలువురు అంటున్నారు.

నిబంధనలు బేఖాతారు..

ఇటుక బట్టీలను తయారు చేయడానికి యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. కానీ ముధోల్ మండలంలోని ఆయా గ్రామాల్లో పదుల సంఖ్యలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీల యజమానులు నిబంధనలు బేఖాతారు చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలను కాలుస్తూ ప్రయాణికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అదేవిధంగా పెట్టుకోబట్టిలను జాతీయ రహదారుల పైన ట్రాక్టర్ల లో తీసుకెళ్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో ఇటుక దుమ్ము, ధూళి పడడంతో పలు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని వాహనదారులు అంటున్నారు.సంబంధిత అధికారులు జాతీయ రహదారి పైన ఇటుక బట్టీల నిర్వహణను నిలిపివేయాలని ఆయా గ్రామాల గ్రామస్తులు, రహదారులు కోరుతున్నారు.

# పెద్దవీడు గ్రామంలో దోమల నివారణకు శానిటైజేషన్ చర్యలు

షాబాద్ ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : పెద్దవీడు గ్రామంలో దోమల సమస్యను తగ్గించేందుకు గ్రామ సర్పంచ్ రాజ సులోచన గురువారం సమగ్ర శానిటైజేషన్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడుకుంది తగిన సూచనలు సూచించారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలి. చెత్తను సక్రమంగా తొలగించాలని అన్నారు.

డ్రైనేజీలు, కాల్వలు క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. వారానికి ఒకసారి నిల్వ నీటిని ఖాళీ చేసి శుభ్రం చేయాలి. నిల్వ నీరు ఉండవద్దని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించానీ, దోమల తెరలు వాడాలని సూచించారు. గ్రామ పంచాయతీ, ఆరోగ్య శాఖ, గ్రామస్థులు కలిసి పనిచేస్తే దోమల నివారణలో మంచి ఫలితాలు సాధించవచ్చును తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో డీకేడిఎల్ సెలబ్రేషన్స్

**విద్యార్థులు సాంకేతిక రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ డిప్లమా సివిల్ మరియు ఈఈఈ విజయవంతంగా తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహించిన డికేడిఎల్ సెలబ్రేషన్స్ టెక్నిర్వాహణ గ్రిడ్ స్టోము శీర్షికలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ హుస్నాబాద్ తొమ్మిది సంవత్సరాల ప్రయాణంలో అనేకమంది విద్యార్థులను డిప్లమా నుండి ఉన్నత విద్యకు మరియు ఉద్యోగ అవకాశాలకు బాటలు వేసిన విధానాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ శ్రీమతి పంచదార శ్రీదేవి కన్వీనర్గా హుస్నాబాద్ ఏసిపి సదానందం ప్రభుత్వ పాలిటెక్నిక్ సిద్దిపేట ప్రిన్సిపాల్ గోవర్ధన్, సిహెచ్ మధుసూదన్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక మరియు సాంకేతిక రంగాల్లో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని అతిథులు సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా సమాజంలో దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా టి. శ్రీను వ్యవహరించారు. డిపార్ట్మెంట్ హెచ్వోడీలు శ్రీమతి ఏ ఇందు,బి గీతారాణి, ఓఎస్ వెంకటేశం మరియు ఉపన్యాసకులు మహ్మద్ వహీద్ అర్జునయ్య మహేష్ కుమార్ రాధిక రవి కిరణ్ మోహన్ నాయక్ స్వాతి రాజు సతీష్ ప్రశాంత్ ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ను ఐజలో కొనసాగించాలి

**ఎమ్మెల్యే విజయవాడకు వినతి**

అలంపూర్ ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి ఐజ మున్సిపాలిటీ చైర్మన్ సియం.సురేష్, ఎం ఆర్ పి ఎస్ రాజు మాదిగతో కలిసి వినతి పత్రంను అందజేశారు. 2016--2017 సంవత్సరంలో ఐజకు శాంక్షన్ అయినా గురుకుల పాఠశాల ను కొంత కాలం ఐజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగించారు.

అనంతరం సరైన క్లాస్ రూమ్స్ లేవనే సాకు చూపి, ఇట్టి గురుకుల పాఠశాలను ఐజ కు దాదాపు గా 40 కిలోమీటర్ల దూరం గల ఎర్రవల్లి లోని ఒక అద్దె భవనం లో కు మార్చారు,అక్కడ కూడా సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.కావున తమరు ఇట్టి విషయం పై దృష్టి సారించి, 2026-2027 సంవత్సరం లోనైనా ఐజ పట్టణం లో కొనసాగించే విదంగా కృషి చెయ్యాలని కోరారు.

ఈ కార్యక్రమం లో పట్టణ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో రైతు వేదిక వద్ద 50 జొన్న బస్తాల చోరీ

ముధోల్:09ఏప్రిల్:విజన్ ఆంధ్ర. ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో రైతు వేదిక వద్ద మార్కంటి లక్ష్మణ్ రైతు సాగు చేసి విక్రయించడానికి సిద్ధంగా ఉన్న జొన్న బస్తాల గుర్తుతెలియని దొంగలు చోరీ చేసిన సంఘటన వెలుగు చూసింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని విట్టోలి గ్రామంలో వ్యవసాయ పంట పొలంలో సాగుచేసిన 50 జొన్న బస్తాలను కొనుగోలు కేంద్రానికి తరలించడానికి బుధవారం సిద్ధం చేసుకున్నట్లు తెలిపాడు. రాత్రి గుర్తుతెలియని దొంగలు వచ్చి జొన్న పంట బస్తాలను దొంగలించడం జరిగిందని రైతు పేర్కొన్నాడు. దొంగలించిన జొన్న పంట విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై ముధోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

జన్నారం, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సందర్శించారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామ పరిధికి చెందిన అక్కపెల్లిగూడలోని మండల మరిషత్ ప్రా థమిక పాఠశాలను గురువారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సంద ర్శించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, పాఠశాల చైర్మన్ రమా దేవి, ఉపాధ్యాయ బృందం కలసి ఎమ్మెల్యేను శా లువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో ము చ్చటించి ఇటీవల గురుకులకు ఎంపికైన 28 మంది విద్యార్థులని ఆయన అభినందించారు. అదేవిధం గా పాఠశాల అభివృద్ధిలో భాగంగా అదనపు తరగ తి గదుల నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంత రం పాఠశాలలోని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వ హిస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చి దిద్దు తూ ముందుకు తీసుకవెళ్తున్న ప్రధానోపాధ్యాయు లతో పాటు ఉపాధ్యాయ బృందాన్ని అదేవిధంగా విద్యార్థులకు కంప్యూటర్లను సమకూర్చిన దిక్సుచి ఫౌండేషన్ చైర్మన్ భూముల రంజిత్ కుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పో నకల్ సర్పంచ్ జక్కుసుష్మ భూమేష్, మార్కెట్ క మిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు కుదిరే వెంకటి, షాకిర్ ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, అంకం అరుణ, ప నస మౌనిక, తరాల సుదీప, శ్రీలత, తేజ, తదితరు లు పాల్గొన్నారు.

## పప్పు శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గశీ ఎర్రవల్లి మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఏర్పాటుచేసిన పప్పు శనగ కొనుగోలు కేంద్రాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ

రైతులు తాము పండించిన పంటను దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు తమ పంటను ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని,రైతు బాగుంటేనే ఊరు, రాష్ట్రం బాగుంటుందని, నియోజకవర్గంలోని పప్పు శనగ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం

జన్నారం, ఏప్రిల్ 09 (విజన్ ఆంధ్ర) : మండలకేం ద్రంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చలివేంద్రాన్ని ప్రారం భించారు. జన్నారం మండలకేంద్రంలోని బస్టాండ్, సమీపంలో పోనకల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం రోజు న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందించాల్సిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోనకల్ సర్పంచ్ జ క్కు సుష్మ భూమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ దు ర్గం లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ అప్పాల జలప తి, కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, వార్డు సభ్యులు బందెలా సుగుణ, మోసిన్ షా ఖాన్,పిల్లి మల్లయ్య, సంతోష్, సౌదం రవి లతో పాటు రజాక్, ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల పరిధిలోని వల్లూరు గ్రామానికి చెందిన గోవిందరాజు కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 9000/- రూపాయల చెక్కును ఎమ్మెల్యే విజయుడు చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర) : శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే తనయుడు దంపతులు బండ్ల ఐశ్వర్య రెడ్డి సాయి సాకేత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రశీ, గద్వాల నియోజకవర్గంలోని ప్రజలు, రైతాంగం దినదిన అభివృద్ధి చెందాలని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా శ్రీవారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేసిన రాజోలి ఎస్ఐ గోకారి

అలంపూర్ ఏప్రిల్ 9(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల పరిధిలోని మాన్ దొడ్డి గ్రామానికి చెందిన రంగస్వామి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐ ఆర్‌తో గుర్తించి గురువారం రోజు రాజోలి ఎస్ఐ గోకారి బాధితుడికి అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ

మాన్ దొడ్డి గ్రామానికి చెందిన రంగస్వామి తన మొబైల్ ఫోన్‌ను రెండు నెలల క్రితం పొలంకు వెళ్లేటప్పుడు పోగొట్టుకున్నాడని,అనంతరం ఆన్‌లైన్ మీ సేవలో దరఖాస్తు చేసుకున్నట్టు బాధితుడు పేర్కొన్నాడు. సీఈఐఆర్‌తో ఫోన్‌ను రికవరీ చేసి బాధితునికి అందజేసినట్టు ఆయన తెలిపారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోతే పీఎస్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.





## అంబేద్కర్ జయంతి ఉత్సవం కి ఆహ్వానం

ఉరవకొండ ఏప్రిల్ 9 (విజన్ ఆంధ్ర): ఈనెల 14న ఉరవకొండలో జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమంకు తరలిరావాలని అంబేద్కర్ ఉత్సవ జేఏసీ ప్రతినిధి మధు ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాల మాదిగలను సమాకూర్చి అంబేద్కర్ పుట్టిన రోజు పండుగ లో పాల్గొనాలని విస్తృత ప్రచారం చేయడం జరిగింది. ఇందులో భాగంగా రాచేపల్లి మైలారంపల్లి వై. రాంపురం కౌకుంట్ల రాకేట్ల అమిద్యాల మోపిడి ముష్టూరు తదితర గ్రామాల ప్రజలను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజశేఖర్ గణేష్ కుమార్ స్వామి పృధ్వి రామాంజి నాగరాజు మహేష్ వేణు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భజన ఆశ్రమానికి భూదానం



పాపన్నపేట, ఏప్రిల్ 9, విజన్ ఆంధ్ర; పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో శ్రీ శివరామ దీక్షితుల భజన ఆశ్రమ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన ముగ్గురు దాతలు రెండు గుంటల భూమిని దానం చేసినట్లు భజన మండలి సభ్యులు డాక్టర్ అవుసుల నర్సింలు వెల్లడించారు . అదే గ్రామానికి చెందిన వడ్డేపల్లి జయరాం రెడ్డి, తో పాటు బైండ్ల నారాయణ, అదృష్ణ సోదరులు భూదానం చేసినట్లు ఆయన తెలిపారు, కాగా ఆశ్రమ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన డాక రెడ్డి గారిమధుసూదన్ రెడ్డి తో పాటు స్థానికులు ఆర్థిక సాయం అందజేశారని, ఇందుకు సహకరించిన దాతలకు స్థానిక సర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి , శివరామ దీక్షితుల శిష్యులతో పాటు భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .